# Official Spokesperson’s response to media queries regarding listing of Lashkar-e-Tayyiba terrorist Abdul Rehman Makki by UNSC’s ISIL and Al-Qaida Sanctions Committee

January 17, 2023

---

# లష్కర్-ఎ-తయ్యిబా ఉగ్రవాది అబ్దుల్ రెహ్మాన్ మక్కీని యూఎస్ఎస్సీకి చెందిన ఐఎస్ఐఎల్ మరియు అల్-ఖైదా ఆంక్షల కమిటీ లిస్టింగ్ చేయడంపై మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి స్పందన

జనవరి 17, 2023

లష్కర్-ఎ-తయ్యిబా ఉగ్రవాది అబ్దుల్ రెహ్మాన్ మక్కీని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్సీ)కి చెందిన ఐఎస్ఐఎల్ మరియు అల్-ఖైదా ఆంక్షల కమిటీ లిస్టింగ్ చేయడంపై మీడియా ప్రశ్నలకు స్పందనగా అధికార ప్రతినిధి శ్రీ అరిందమ్ బాగ్చి ఈ విధంగా పేర్కొన్నారు:

“లష్కర్-ఎ-తయ్యిబా (ఎల్ఈటీ) నేత హాఫీజ్ సయీద్ బావమరిది మరియు ఎల్ఈటీ ఉగ్రవాది అబ్దుల్ రెహ్మాన్ మక్కీని లిస్ట్ చేయాలని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలికి చెందిన ఐఎస్ఐఎల్ మరియు అల్-ఖైదా ఆంక్షల కమిటీ నిర్ణయించడాన్ని మేము స్వాగతిస్తున్నాము. ఎల్ఈటీ కోసం నిధులు సమీకరించడంతో పాటు సంస్థలో మక్కీ వివిధ సారథ్య బాధ్యతల్లో ఉన్నారు.

ఉగ్రవాద సంస్థల నుంచి ప్రాంతీయంగా తీవ్ర ముప్పు పొంచి ఉంది. ఈ నేపథ్యంలో యూఎన్ఎస్సీ లిస్టింగ్ చేయడం మరియు ఆంక్షలు విధించడమనేది ఇటువంటి ముప్పులకు అడ్డుకట్ట వేసేందుకు మరియు ప్రాంతీయంగా ఉగ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసేందుకు సమర్థమంతమైన సాధనాలుగా ఉండనున్నాయి.

ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించకూడదనే సూత్రానికి భారత్ కట్టుబడి ఉంది. అలాగే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా విశ్వసనీయమైన, ధృవీకరించుకోతగిన, మరియు తిరుగులేని చర్యలు తీసుకునేలా అంతర్జాతీయ సమాజంపై ఒత్తిడి తేవడాన్ని భారత్ కొనసాగిస్తుంది."

**న్యూఢిల్లీ**
**జనవరి 17, 2023**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.